www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 129 | ఆదివారం | 20.10.2024

# అశోక్‌నగర్‌లో టెన్షన్ టెన్షన్

- గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన ఉద్రిక్తం
- జీవో 29కు వ్యతిరేకంగా కదంతొక్కిన అభ్యర్థులు
- చలో సెక్రటేరియట్‌కు పిలుపు
- విద్యార్థులకు, పోలీసులకు మధ్య తోపులాట
- ఆందోళనకు మద్దతిచ్చిన విపక్షాలు
- కేంద్రం మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌తో పాటు పలువురు అరెస్ట్



2



2

ఫోర్త్ సిటీలో

## గోల్ఫ్ సిటీ

- సచివాలయంలో పీజీఏ, స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ
- ప్రభుత్వం సహకరిస్తే.. గోల్ఫ్ కోర్టులు ఏర్పాటు చేస్తాం : పీజీఏ
- 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్న మంత్రి

మూడు నెలలు కాదు..

## మూడేళ్లు ఉంటా

సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ స్వీకరిస్తున్నా..

ప్రజాధనాన్ని లూటీ చేయాలన్నదే కాంగ్రెస్ ప్లాన్

సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దు

ఢిల్లీకి మూటలు మొయ్యడానికి రేవంత్ పేదలను ఇబ్బంది పెడుతుండు

నీ కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తాం

బండి సంజయ్‌కి పరీక్ష పేపర్లు లీక్ తప్ప ఏమీ రాదు

రేవంత్‌తో కలిసి డ్రామాలు చేస్తుండు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

రేవంత్ రెడ్డి సీఎంగా ఇప్పుడు ఉన్న పార్టీ, గతంలో పనిచేసిన పార్టీలే హైదరాబాద్‌లోని మూసీని మురికి కూపంగా మార్చాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాగోల్‌లో శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన మూసీ ప్రాజెక్టుపై మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌కు మూసీ నదీ ఒక వరం అని వ్యాఖ్యానించారు. వర్షపు నీరు, నాలాల ద్వారా 90 శాతం మూసీలోకి వస్తుందని వివరించారు. హైదరాబాద్ నగరంలో దాదాపు రోజుకు 20 కోట్ల లీటర్ల నీరు మురికి నీరుగా మారుతోంది. ఈ నీటిని సీవరేజ్ ప్లాంట్‌లో శుద్ధి చేసేందుకు బీఆర్ఎస్ పని చేసిందని

మిగతా 2లో..

మోసగాళ్ల మాటలు నమ్మి

# మోసపోవద్దు

గ్రూప్ 1 పరీక్షలు ఎట్టి పరిస్థితుల్లో ఆగవు

బంగారం లాంటి భవిష్యత్ చేజారుతుంది

పదేళ్లుగా వాయిదా పడుతున్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం

ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కేసులు పెట్టొద్దు

పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్ సూచన

అక్రమార్కుల పాలిట హైడ్రా అంకుశం

బిల్లా, రంగాలు అడ్డుపడితే అస్సలు ఆగదు

ఆస్తులు కాపాడుకోవటానికే బీఆర్ఎస్ దొంగ ఏడ్పులు


సద్భావన యాత్ర స్మారక దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

పదేళ్లలో బీఆర్ఎస్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తరచూ పరీక్షలు వాయిదా వేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. గతంలో అభ్యర్థులు ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరిగేవారని, వాయిదాల వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. శనివారం పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం హాజరై మాట్లాడారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందన్నారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95 శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం. 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని కొందరు

మిగతా 2లో..



2

లాఠీచార్జ్ చేసే అధికారం

## ఎవరిచ్చారు?

- బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలి
- ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

## రైతు భరోసాపై రగడ

ఖరీఫ్ సీజన్‌కు ఇవ్వలేమన్న మంత్రి తుమ్మల


వచ్చే సీజన్ రబీ నుంచే ఇస్తామని ప్రకటన

మంత్రి స్టేట్‌మెంట్‌తో భగ్గుమన్న ప్రతిపక్షాలు

చావు కబురు చల్లగా చెప్పారంటూ హరీశ్‌రావు ఫైర్

మాట తప్పినందుకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్

నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు



2

# రేవంత్ సర్కార్..

## దుర్మార్గ 29 జీవో ఇచ్చింది

ఇప్పటి వరకు ఇచ్చినా ఏ హామీ అమలు కాలే

ప్రజా క్షేత్రంలో ఏం హామీలు ఇచ్చారో గుర్తు చేసుకోండి

దేవుళ్ల మీద ఒట్లేసి గట్ల మీద పెడితివి

పెంచిన పింఛన్లు దేవుడెరుగు..

ఉన్న పింఛన్లు ఎత్తేస్తున్నరు

ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

రేవంత్ సర్కార్ దుర్మార్గ జీవో ఇచ్చిందని, 29ని సడలించాలని నిరుద్యోగులు ఆందోళన నిర్వహిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు దీరి ఏడాది కావస్తోందని, ఇప్పటివరకు ఇచ్చినా ఏ హామీ సరిగా అమలు కావడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగుల ఆందోళనకు బీజేపీ మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని

మిగతా 2లో..



చేవెళ్ల అభివృద్ధికి

## కృషి చేస్తా

- త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తాం
- మార్కెట్‌ను డెవలప్ చేస్తాం
- మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



2



2

## బీఆర్ఎస్ నేతలవి సంస్కారం లేని మాటలు

- మూసీ ప్రక్షాళనపై రాజకీయం చేస్తుంది
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



## బీఆర్ఎస్ నేతలవి సంస్కారం లేని మాటలు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణం త్యాగం చేసిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. దేశ సమగ్రతకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఎంతో కష్టపడ్డారని, దేశంలో సాంకేతిక విప్లవాన్ని రాజీవ్‌గాంధీ తెచ్చారన్నారు. బీఆర్ఎస్‌నేతలు సంస్కారం లేకుండా మాట్లాడుతన్నారన్నారు. తెలంగాణ పేరుతో కేసీఆర్‌రాష్ట్రాన్ని దోచుకున్నారని, మూసీ ప్రక్షాళన విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం బీజేపీ మతాలు.. కులా పేరుతో దేశాన్ని విచ్చిన్నం చేస్తుందన్నారు. నిజాం దూరదృష్టితో హైదరాబాద్ సిటీని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రస్తుతం చినుకు పడితే నగరం అల్లకల్లోలం అవుతుందన్నారు. కంటిన్యూగా 3 గంటలు వర్షం పడితే నగరం మునిగిపోతుందని, నగరాన్ని కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ఏర్పాటు చేశారన్నారు.




## మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీవో 55 రద్దుచేసి గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్లు ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించామని తెలిపారు.

**కోర్టులు ఊరుకుంటాయా?..**

31 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా? నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఆందోళనలను విరమించి అపోహాలకు దూరం కండి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పుడు ఉదారంగా వ్యవహరించండి. నిరుద్యోగులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు.. పొరపాటున కేసులు పెడితే ఉద్యోగాలు సాధించడంలో ప్రతిబంధకంగా మారుతాయి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలో కేసులు పెట్టవద్దని పోలీసులను ఆదేశిస్తున్నానని స్పష్టం చేశారు.

**హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద..**

రాష్ట్ర ఆర్థిక మూలలను దెబ్బ తీయాలని కొంతమంది కుట్ర చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. "మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు, అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు"అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో మగ్గిపోతున్న పేదలకు ఇండ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం జనాన్ని గుండెల్లో పెట్టుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు గుండెలు బాదుకుంటున్నారని విమర్శించారు. ఈ బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. అక్కడికి ఇక్కడికి కాదు.. జన్వాడ ఫామ్ హౌస్‌కు పోదాం పదా, గుల్షాపూర్ నాలాను ఆక్రమించి కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా?, ఈ ఫామ్ హౌస్‌కు బుల్డోజర్ వస్తుందనే ఇక్కడ వీళ్లు డ్రామాలు ఆడుతున్నారు,హరీశ్.. నీలాంటి చెప్పులు మోసే వారు కాదు.. ఫామ్ హౌస్‌లో పడుకున్న వాళ్లను రమ్మను నేను వస్తా. అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నా ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డ రోజులు మర్చిపోయావా?, ఫామ్ హౌసులు కాపాడుకునేందుకే ఈ బిల్లా రంగాల దొంగ ఏడ్పులు అని నిలదీశారు.

## సికింద్రాబాద్‌లో ఉద్రిక్తత

**ప్రజానావ, సికింద్రాబాద్**

సికింద్రాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసాన్ని నిరసిస్తూ హిందూ సంఘాల కార్యకర్తలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. ముత్యాలమ్మ ఆలయంపై దాడిని నిరసిస్తూ శనివారం ఉదయం హిందూ సంఘాలు ఆందోళన చేపట్టాయి. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపాయి. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. తమను అడ్డుకోవడంతో ఆందోళనకారులు పోలీసులపై చెప్పులు, కుర్చీలు, వాటర్ ప్యాకెట్లు విసిరారు. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దొరికిన వారిని దొరికినట్లు చితకబాదారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో సికింద్రాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు సమాచారం. కాగా, కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయంలోని అమ్మవారి విగ్రహాన్ని సోమవారం తెల్లవారుజామున ఓ ఆగంతకుడు ధ్వంసం చేశాడు. కాళ్లతో తన్నుకుంటూ లోనికి వచ్చి అమ్మవారి విగ్రహాన్ని కాళ్లతో తన్నుతూ పడగొట్టాడు. ఆలయం గద్దెపైకి ఎక్కి మరింత ధ్వంసానికి పాల్పడుతుండగా.. స్థానికులు పట్టుకుని కొట్టి పోలీసులకు అప్పగించారు. ఈ వీరంగమంతా సీసీ కెమెరాలో రికార్డయ్యింది. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు మండిపడ్డాయి. దీంతో ఆగంతకుడిపై 333,331(4), 196,298, 299 బీఎన్ఎస్ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

**లాఠీచార్జి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి...**

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భక్తుల పై లాఠీచార్జ్ చేయడం దారుణమని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం వద్ద జరిగిన లాఠీచార్జ్ పై ట్విట్టర్ వేదికగా వీడియో విడుదల చేశారు. సికింద్రాబాద్‌లోని పవిత్రమైన మఠం ముత్యాల్లమ్మ విగ్రహం ధ్వంసం నేపథ్యంలో హిందు సంఘాలు సికింద్రాబాద్ ప్రాంగణంలో బంద్ కు పిలుపునిచ్చాయని, దానికి చాలామంది ప్రజలు మద్దతు తెలిపారని, స్థానిక ప్రజలు షాపులు కూడా బంద్ చేశారని అన్నారు. ఇందులో భాగంగా ఆలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందు సంఘాల కార్యకర్తలపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.లాఠీచార్జ్ కు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలను గాయాలపాలు చేసిన పోలీసులను గుర్తించి సస్పెండ్ చేయాలని కేంద్రమంత్రులు అమిత్ షా, బండి సంజయ్ లను రాజాసింగ్ కోరారు.



## లాఠీచార్జ్ చేసే అధికారం ఎవరిచ్చారు?

**ప్రజానావ, గోషామహల్**

సికింద్రాబాద్‌లోని పవిత్రమైన మఠం ముత్యాల్లమ్మ ఆలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందూ సోదరులపై క్రూరమైన, అన్యాయమైన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. హిందూ సంఘాలు సికింద్రాబాద్ ప్రాంగణంలో బంద్ కు పిలుపునిచ్చాయని, దానికి చాలామంది ప్రజలు మద్దతు తెలిపారని, స్థానిక ప్రజలు షాపులు కూడా బంద్ చేశారని అన్నారు. ఇందులో భాగంగా ఆలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల కార్యకర్తలపై పోలీసులు జులూం ప్రదర్శించారని మండిపడ్డారు. దారుణంగా లాఠీచార్జ్ చేసి వారిని తీవ్రంగా గాయపరిచారని ఫైర్ అయ్యారు. అసలు పోలీసులకు లాఠీచార్జ్ చేసే అధికారం ఎవరు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాఠీఛార్జ్ కు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలను గాయాలపాలు చేసిన పోలీసులను గుర్తించి సస్పెండ్ చేయాలని కేంద్రమంత్రులు అమిత్ షా, బండి సంజయ్ లను రాజాసింగ్ కోరారు.

## మూడు నెలలు కాదు.. మూడేళ్లు ఉంటా

(మొదటి పేజీ తరువాయి)



వివరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మురికి నీటిని శుద్ధి చేసేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్లామని వివరించారు. 'హైదరాబాద్‌కి రేవంత్‌రెడ్డి కొత్తగా చేసిందేమీ లేదు. బీఆర్ఎస్ పనులకు రేవంత్ రిబ్బన్లు కట్ చేస్తున్నారు అంతే.. మూసీపై 15 కొత్త బ్రిడ్జ్‌లు బీఆర్ఎస్ నిర్మించింది. వారసత్వ సంపదను కాపాడుకుంటూనే.. ఆధునిక అభివృద్ధి జరగాలి. ఢిల్లీకి మూటలు మొయ్యడానికి రేవంత్ రెడ్డి ప్రజలను ఇబ్బందులు పెడ్తున్నాడు. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల్లో డబ్బులు పెట్టడానికి తెలంగాణ నుండి మూటలు మోసుకొని పోయి రేవంత్ రెడ్డి సీఎం పదవి కాపాడుకుంటున్నాడని' వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

**కనీసం చర్చలకు పిలవరా...?**

మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 6070 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. గ్రూప్1 అభ్యర్థుల తరపున ప్రభుత్వంతో చర్చలు జరపడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ఏం చదువుకున్నాడు ఆయనకు పరీక్షల గురించి ఏం తెలుస్తుంది?? అంటూ ప్రశ్నించారు. గ్రూప్1 అభ్యర్థులను కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దుర్మార్గం అని కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పైన మండిపడ్డారు. 'గ్రూప్1 అభ్యర్థులను పశువుల్లా చూస్తుంది ప్రభుత్వం అంటూ ఆరోపించారు. గ్రూప్1 అభ్యర్థులు ఈ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాతలు. కనీసం సుప్రీంకోర్టు ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకైనా ప్రభుత్వం వేచి చూడాలి. బండి సంజయ్ అలాగే రేవంత్ రెడ్డి కావాలనే ఆడుతున్న డ్రామా.. బండి సంజయ్ ని పోలీస్ సెక్యూరిటీ ఇచ్చి మరి ర్యాలీ చేయిస్తాడు రేవంత్. మా నాయకులను అరెస్ట్ చేస్తారు. బండి సంజయ్ ను చర్చలకు పిలిస్తే ఏం జరుగుతుంది. బండి సంజయ్ ఏం చదువుకున్నాడు ఆయనకు పరీక్షల గురించి ఏం తెలుస్తుంది?? పరీక్ష పత్రాలు లీక్ చేయమంటే చేస్తాడు.. అభ్యర్థుల తరఫున ఆయనేం చర్చిస్తారు' అంటూ తీవ్రంగా మండిపడ్డారు.

## ఫోర్త్ సిటీలో గోల్ఫ్‌సిటీ

**ప్రజానావ, హైదరాబాద్**

ఫోర్త్ సిటీలో గోల్ఫ్‌సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా, పీజీఏ.. స్థానిక భాగస్వామి స్టోన్ క్రాఫ్ట్‌తో కలిసి ముందుకొచ్చిందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. సచివాలయంలో పీజీఏ, స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే గోల్ఫ్ కోర్టులు.. నివాస సముదాయాలు, హోటళ్లు, వినోద పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పీజీఏ, స్టోన్ క్రాఫ్ట్ సంస్థలు మంత్రికి తెలిపాయి. ప్రస్తుతం ముంబయిలో షాపూర్జీ పల్లోంజి సంస్థతో కలిసి గోల్ఫ్ సిటీ నిర్మిస్తున్నట్లు పీజీఏ ప్రతినిధులు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రిక ఫోర్త్ సిటీలో ఎలాంటి కాలుష్యం వెలువడని నెట్ జీరో సిటీని నిర్మిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వారికి తెలిపారు. సుమారు 200 ఎకరాల్లో గోల్ఫ్ కోర్స్‌ను ఏర్పాటు చేసేందుకు పీజీఏ కన్సార్టియం ముందుకొచ్చిందని, నిర్మాణం పూర్తయితే సుమారు 10వేల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. మియావాకి పద్ధతిలో అడవిని పెంచడం ద్వారా సహజ సిద్ధమైన డెక్కన్ శిలలు, స్థానిక నీటి వనరులకు అలంకార ప్రాయమవుతుందని మంత్రి పేర్కొన్నారు. సుమారు 30 వేల మందికి పైగా గోల్ఫ్ నిపుణులతో కూడిన పీజీఏ సంస్థ.. చాంపియన్‌షిప్‌లు, రైడర్ కప్ వంటి టోర్నీలతో వందేళ్లుగా గోల్ఫ్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. సమావేశంలో స్టోన్ క్రాఫ్ట్ సీఈవో కీర్తి చిలుకూరి, అలోక్ తివారి, పీజీఏ ప్రతినిధులు టిమ్ లాబ్, అలెక్స్ హే, డేవిడ్ బ్లమ్, కెన్ సాగర్, రాధా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై రగడ

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో చాలా మంది రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఓ వైపు ప్రభుత్వం రుణమాఫీ చేశామని, చేస్తామని చెబుతోంది. మరోవైపు రుణ మాఫీ కాలేదు. పులువరు రైతులకు సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ అమలు కాలేదు. ఆధార్ నంబర్ తప్పుగా ఉందని, పేర్లు సరిగా లేవని, రేషన్ కార్డు లేదనే సాకుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వడ్డీలు చెల్లించాలని బ్యాంకులు, సహకార సంఘాలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు రోడ్డెక్కుతున్నారు. బ్యాంకుల ముందు ఇంకా బారులు తీరుతున్నారు. ఈ క్రమంలో వానాకాలం సీజన్ పంట పెట్టుబడి సాయంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే సీజన్ రబీ నుంచే రైతు భరోసా ఇస్తామని చెప్పారు. కేబినెట్ సబ్ కమిటీ రైతుభరోసాపై నివేదిక ఇచ్చాక.. కొత్త మార్గదర్శకాల మేరకు రైతు భరోసా సాయం ఎకరానికి రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటనపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి.

**వారికి కూడా రుణమాఫీ చేస్తాం: మంత్రి తుమ్మల**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం మీడియాతో మాట్లాడారు. 'ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేము. మార్పులకు అనుగుణంగా రైతులను మారుస్తాం. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి రుణమాఫీ అంశాన్ని తన భుజాన వేసుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 70 వేల కోట్ల రుణమాఫీ చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశాం. 42 బ్యాంకుల నుంచి వివరాలు తెప్పించుకుని రుణమాఫీ చేసాం. రాష్ట్రంలో 42 లక్షల లబ్ధిదారులకు, 25 లక్షల కుటుంబాలకు 31 వేల కోట్లు అవసరం. 2 లక్షల పైన ఉన్న డబ్బులు కడితే రుణమాఫీ అవుతుంది. తెల్ల రేషన్ కార్డు లేని 3 లక్షల మందికి డిసెంబర్ లో కుటుంబ నిర్ధారణ చేసి వారికి కూడా రుణమాఫీ చేస్తాం' అని తుమ్మల వ్యాఖ్యానించారు.

**రైతులకు రేవంత్ మోసం : హరీశ్ రావు**

ఈ ఖరీఫ్ సీజన్‌కు కూడా రైతు భరోసా లేనట్టేనని అర్థమవుతోందని హరీశ్ రావు అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల.. చావు కబురు చల్లగా చెప్పారంటూ తెలిపారు. ఈసారి ఎలాగైనా రైతు భరోసా డబ్బులను అన్నదాతల అకౌంట్లలో వేస్తామని చెప్పి.. మాట తప్పినందుకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పి, ముక్కు నేలకు రాయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరిట ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. వాళ్లు మాట ఇచ్చినట్టుగా రూ.15 వేలు కాదు కానీ.. గత ప్రభుత్వంలో ఇచ్చిన రూ. 10 వేలు కూడా సరిగ్గా ఇవ్వకుండా రైతులను రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడంటూ హరీశ్ రావు విమర్శించారు.

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు..**

రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు.

## చేవెళ్ల అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రజానావ, చేవెళ్ల :**

త్వరలో రోడ్డు పనులు కేంద్ర మంత్రి చే ప్రారంభిస్తాము అని చేవెళ్ల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శనివారం పట్టణ కేంద్రంలో కేజీఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. స్పీకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలందరికీ కూడా తప్పకుండా న్యాయం జరుగుతుందని, పెంటయ్య గౌడ్ ను అభినందిస్తూ హైదరాబాద్ కు అతిసమీపంలో ఉన్నటువంటి చేవెళ్లను అభివృద్ధి చేయడంలో నేను ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇద్దరం కలిసి మార్కెట్ విషయంలో మంత్రి వర్గానికి తెలియజేసి స్థానికంగా ఉన్న మార్కెట్ ను అభివృద్ధి చేసే దిశలో పనిచేస్తామని అన్నారు. కేంద్రంలో ఉన్న రోడ్డు రవాణా శాఖ మంత్రి నితీష్ గడ్కరీతో కలిసి త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామన్నారు. ముఖ్యంగా ఈ రోడ్డుపై వాహనాలు నడపాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడపాల్సి వస్తుంది అన్నారు. ప్రజలను దృష్టిలో ఉంచుకొని తొందరగా రోడ్డు పనులు చేపడతామని తెలియజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మంచి మార్కెట్ లభించినపుడే రైతు లాభాల బాట పడతారని భావించి మార్కెటింగ్ అవకాశాలు పెంచడం జరుగుతుందన్నారు. గోదాంలు, కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నెలకొల్పటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పొల్యూషన్ బోర్డు సభ్యులు చెంపలు సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముడిమ్యాల్ ప్రతాప్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అశోక్‌నగర్‌లో టెన్షన్ టెన్షన్

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:**

గ్రూప్1 అభ్యర్థుల ఆందోళనలతో హైదరాబాద్ నగరం అట్టుడుకుతోంది. జీవో 29 వ్యతిరేకంగా అభ్యర్థులు కదం తొక్కారు. రిజర్వేషన్లపై తీవ్ర పభావం చూపే ఈ జీవోను రద్దు చేయడం సహా మెయిన్స్ పరీక్షల్ని రీషెడ్యూల్ చేయాలంటూ ఆందోళన ఉధృతం చేశారు. శనివారం భారీ సంఖ్యలో విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చి ఎగ్జామ్‌లను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. వీరికి కేంద్రమంత్రి బండి సంజయ్ సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం దిగి రావాలంటూ 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి చేపట్టగా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. బండి సంజయ్ సహా ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అభ్యర్థులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బండి సంజయ్ రాకతో.. అశోక్ నగర్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆర్టీసీ ఎక్స్ రోడ్డు నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వైపు వెళ్లే దారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. నిరుద్యోగులకు మద్దతుగా బండి సంజయ్ సైతం ర్యాలీలో పాల్గొన్నారు. అభ్యర్థులతో కలిసి ర్యాలీగా సచివాలయం వైపు బయలుదేరగా ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు.




గ్రూప్1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజు శ్రవణ్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బండి సంజయ్‌ను బీజేపీ కార్యాలయానికి తరలించారు.

**జీవో 29పై కాంగ్రెస్ వైఖరి చెప్పాలి..**

జీవో 29పై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్లు రద్దు చేస్తారేమోనని అభ్యర్థులు భయపడుతున్నారని చెప్పారు. నిరుద్యోగుల ఆందోళనపై బీఆర్ఎస్ కుట్ర చేసిందని మండిపడ్డారు. గ్రూప్1 అభ్యర్థులు చేస్తున్న ర్యాలీలో చొరబడి గొడవలు సృష్టించాలని బీఆర్ఎస్ నేతలు చూశారని విమర్శలు చేశారు. నిరుద్యోగుల ముసుగులో గొడవలు సృష్టించాలనుకున్నారని ధ్వజమెత్తారు. కేవలం కేటీఆర్ అహంకారంతోనే బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కేటీఆర్ లాగా సంస్కారహీనంగా తాను మాట్లాడను అని అన్నారు. కేటీఆర్, సీఎం రేవంత్ ఒక్కటే అని ఆరోపించారు. జన్వాడ ఫామ్ హౌస్ ను ఎందుకు కూల్చలేదని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ చీకటి బతుకు నాకు తెలియదా అని నిప్పులు చెరిగారు. మమ్మల్ని ప్రభుత్వం చర్చలకు పిలవలేదన్నారు బండి సంజయ్. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే కాబట్టే.. డ్రగ్స్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చర్యలు లేవని ఆరోపించారు.

**అరెస్ట్ చేసే దమ్ము లేదు..**

తనను అరెస్ట్ చేసే దమ్ము తెలంగాణలో ఎవడికి ఉందని, అరెస్ట్ చేయలేదు.. అడ్డుకున్నారన్నారు. కేటీఆర్ మీ అయ్యా పరువు తీశావ్. నీదో బతుకు , నీ అహంకారం వల్లే నీ అయ్యకు ఈ గతి పట్టింది. నేను పేపర్ లీకేజి చేసినట్లు రుజువు చేయ్. నా సవాల్ స్వీకరించు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది. నీ బతుకు గురించి నాకు మొత్తం తెలుసు. అశోక్ నగర్ వస్తా అని ఎందుకు రాలేదు. డ్రగ్స్‌తో నీకు సంబంధం లేదని నిరుపించుకో. అయ్యా పేరు చెప్పి నేను రాజకీయాల్లోకి రాలేదు. మీదో బతుకు ఛీ. కాంగ్రెస్ , బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్ విధ్వంసానికి కుట్ర చేసిందంటూ వ్యాఖ్యానించారు. గ్రూప్1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని డీజీపీ జితేందర్ తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళన అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టుకు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ హెచ్చరించారు.

## రేవంత్ సర్కార్.. దుర్మార్గ 29 జీవో ఇచ్చింది

(మొదటి పేజీ తరువాయి)



చెప్పారు. 'ఏ రైతు అయినా రుణ మాఫీ కాకపోతే రెండు లక్షల రుణం తీసుకోండి రేవంత్ అన్నారు. నేను సీఎం కాగానే మాఫీ చేస్తామని అన్నారు. సూటిగా ఒకటే మాట అడుగుతున్నా. ప్రజా క్షేత్రంలో ఏం హామీలు ఇచ్చారో గుర్తు చేసుకోండి. పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ప్రజలు భావిస్తున్నారు. పెంచిన పింఛన్లు దేవుడెరుగు.. ఉన్న పింఛన్లు ఎత్తేస్తున్నారు. దేవుళ్ళ మీద ఒట్లు వేశారు. గట్టు మీద పెట్టేశారు. రిటైర్డ్ అయ్యిన ఉద్యోగులకు సెటిల్ మెంట్‌లు చేసే పరిస్థితి లేదు. ఆర్థిక పరిస్థితి బాగాలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉద్యమ కార్యాచరణ ప్రకటించబోతున్నారు.' అని ఈటల రాజేందర్ చెప్పారు.

**మూల్యం చెల్లించాల్సింది మీ ప్రభుత్వమే..**

అమ్మవారిని కాళ్ళతో తన్ని అవమానించిన వ్యక్తి వెనుక ఉన్నది ఎవరో ఇప్పటి వరకు ప్రకటించని ప్రభుత్వం..నిరసన తెలిపిన హిందువుల తలలు పగిలేలా దాడి చేయించడం దారుణమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పలు రాష్ట్రాల నుంచి రెండు వందల మంది సికింద్రాబాద్ మెట్రోపోలీస్ హోటల్‌లో మత విద్వేషాలు రెచ్చగొట్టే సమావేశం పెట్టుకున్నారని తెలిసినా ఎందుకు ఉదారంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను ప్రశ్నించారు. లుంబినిపార్క్, గోకుల్ చాట్, దిల్ సుఖ్ నగర్ నగర్ బాంబు పేలుళ్లలో తెగిపడ్డ మాంసపు ముద్దలు గుర్తుకు వస్తున్నాయని, మీ చిల్లర రాజకీయాల కోసం తాత్సారం చేస్తే.. బలయ్యేది అమాయక ప్రజలు, మూల్యం చెల్లించాల్సింది మీ ప్రభుత్వమే అని మరోసారి హెచ్చరించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..







# బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలి

**ప్రతి బాలిక మరొకరికి స్ఫూర్తిదాయకం కావాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజానావ, కరీంనగర్:**

ప్రతి బాలిక మరొక బాలికకు స్ఫూర్తిదాయకం కావాలని, ఆ దిశగా నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించవలసిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు దసరా సెలవుల కారణంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అంతరిక్షంలోకి వెళుతున్నారని గర్వంగా చెప్పుకుంటున్నా ఈ రోజుల్లో భ్రూణ హత్యలు జరగడం బాధాకరమన్నారు. ప్రతి రంగంలో మహిళలు ఉన్నప్పటికీ వారి పట్ల చిన్న చూపు ఇంకా తగ్గలేదన్నారు. యుక్త వయసు రాగానే బాలికకు సమాజం పట్ల భయాన్ని నూరిపోస్తున్నామని తెలిపారు. జీవితంలో బాలిక ధైర్యంగా ముందుకు సాగాలని, చదవడం ఒక్కటే ఎదగడానికి మార్గమని తెలిపారు. ప్రతి బాలిక మరో బాలికకు అవసరమయ్యే సహాయం తప్పకుండా చేయాలని సూచించారు. మహిళకు సానుభూతి అవసరం లేదని సాహసంతో ముందుకు సాగాలని సూచించారు. బాలుడికి ఇచ్చే ప్రోత్సాహాన్ని, అవకాశాన్ని బాలికకు కూడా ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. తల్లికి మించిన దైవం లేదని ఏ సమస్య వచ్చినా తల్లికి చెప్పాలని, తల్లి మాటలు వినాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి చిన్న అవకాశాన్ని బాలిక సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఅడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బాలికల పట్ల వివక్ష కుటుంబం నుంచి మొదలవుతుందని, ఆ దురాచారాన్ని వీడాలని అన్నారు. ఆడపిల్ల ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళలు కుటుంబం కోసం త్యాగాలను తగ్గించి తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా ఏసీపి మాధవి బాలికా సంరక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించారు. బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ, జిమ్నాస్టిక్స్ ఆకట్టుకున్నాయి. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, షీటీం ఇన్స్పెక్టర్ శ్రీలత, సి.డబ్ల్యూ.సి సభ్యురాలు రాధ, వివిధ పాఠశాలల నుంచి హాజరైన బాలికలు పాల్గొన్నారు.



# దళిత ప్రొఫెసర్‌కు వైస్ ఛాన్సలర్‌గా అవకాశం

- ఫలించిన దళితుల సుదీర్ఘ నిరీక్షణ
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**ప్రజానావ, తిమ్మాపూర్:**

ఎట్టకేలకు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్ ఎం కుమార్ వైస్ ఛాన్సలర్ నియామకం కావడం సంతోషకర పరిణామమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ లోని సిఎల్పీ కార్యాలయంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆయవ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 107 సంవత్సరా చరిత్రలో దళితులు నోచుకోలేని వీసీ పదవి ఇప్పుడు దక్కిందని,దీంతో దళితుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదంతో ప్రభుత్వం వైస్ చాన్సలర్లను నియమించిందని, అందులో ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం.కుమార్ వీసీగా నియామకం కావడం హర్షనీయమని, ఇది దళిత జాతికి దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. సుదీర్ఘ కాలంగా నోచుకోని వీసీ పదవి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో దక్కడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. వీసీగా కుమార్ నియామకానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్ కు, నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన బెజ్జంకి నాయకులు

**ప్రజానావ, బెజ్జంకి:**

రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆశీస్సులతో ఇటీవల సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కెడం లింగమూర్తి ని బెజ్జంకి మండలం నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ మాట్లాడుతూ లింగమూర్తి విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రాంతీయ అభివృద్ధి కోసం మరియు వివిధ ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించిన నాయకుడని, పార్టీ విధేయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెన్న రాజు, మిట్టపల్లి చెన్నారెడ్డి, సంగెం మధు, మంకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్

- తహసీల్దార్ అరెస్టు

**ప్రజానావ, చందుర్తి:**

ఒకరి భూమిని మరొకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన తహసీల్దార్‌పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర మల్లేశంకు చెందిన భూమి సర్వే నెం. 104, 105/అ, 105/అ/అ, 105/ఉ/అ, 105/ఊ వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా అదే గ్రామానికి చెందిన సలేంద్ర లక్ష్మి w/o గంగయ్య, సలేంద్ర వేణు s/o గంగయ్య కు తహసీల్దార్ ధర్పల్లి నరేశ్ సాయంతో నిందితులు ఫిర్యాదుదారుని భూమిని బోయిన పల్లి మండలం అనంతపల్లికి సంబందించిన రిజిస్టర్ డాక్యుమెంట్‌తో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నకిలీ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా ఈ ఏడాది జులై 25న చందుర్తి గ్రామీణ బ్యాంకులో రుణం కూడా తీసుకున్నారు. బాధితుడు సలింద్ర మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. విచారణలో భాగంగా తహసీల్దార్ నరేశ్ చందుర్తిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ధరణి పోర్టల్ లో తప్పుడు డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసి బాధితుడి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని నిందితుడు సలేంద్ర వేణుతో పాటు మరో ఐదుగురి ప్రోద్బలంతో పట్టా మార్పిడి చేసినట్లు నేరం రుజువైందన్నారు. తహసీల్దార్ నరేశ్‌ను అరెస్టు చేసి వేములవాడ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.



# హిందూమత ఆలయాల జోలికొస్తే తాట తీస్తాం..

- అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనపై అట్టుడుకిన సికింద్రాబాద్
- నిరసన తెలిపిన వేలాది మంది మహిళలు

**ప్రజానావ, బన్సీలాల్ పేట్ :**

సికింద్రాబాద్ లో అమ్మవారి విగ్రహం ద్వసం ఘటనపై యావత్ హిందూ సమాజం భగ్గుమంది. తాము భక్తితో కొలిచే అమ్మవారికి అవమానం జరిగిందంటూ మహిళాలోకం కదం తొక్కింది. శనివారం బోయిగూడా విఠల్ రావు టింబర్ డిపో హనుమాన్ దేవాలయం



నుండి ,పాన్ బజార్ బైబిల్ హౌస్ బాట చౌరస్తా మీదుగా సికింద్రాబాద్ కుమ్మరి గూడ ముత్యాలమ్మ గుడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అమ్మవారి గుడిలో జరిగిన తీరు చాల భాధకారం అని మహిళలు ప్లైకార్డ్ లు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీతో ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది మూర్ఖులు మత విద్వేషాలు రెచ్చగొట్టటం సరికాదని, హైద్రాబాద్ గంగా జమున తహజీబ్ అని అన్ని మాతాల వారు సోదరభావం తో కలిసి ఉండే సంస్కృతి మనది అని అన్నారు. తాము దైవంగా భావించే అమ్మవారికి ఇలా అవమానం జరగడాన్ని తాము తట్టుకోలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని , అమ్మవారి విగ్రహం ద్వయంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మహిళా మంత్రులు కొండా సురేఖ , సీతక్కలు స్పందించాలని మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, వీరేష్ గుప్త, వెంకతాచారి, ఛాయా లత, శిరీష, శైలజ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ గా బొడ్డు రాములు ఎన్నిక

**ప్రజానావ, వేములవాడ :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశమునకు కళాకారుల విభాగం జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కళా సంస్థల న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ కనకయ్య తెలంగాణ రాష్ట్ర కళా కారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొల్ల. కొమురయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు పడా ల. సత్యనారాయణ.జిల్లా సమైక్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు అనంతరం కళాకారుల విభాగ రాష్ట్ర కన్వీనర్ సేవా రత్న అవార్డు గ్రహీత యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ గా బొడ్డు రాములు ఎన్నిక నియామక పత్రం అందజేయడమైనది వీరి పదవి కాలం పరిమితి 3 సంవత్సరాల వరకు కొనసాగుతుందని తెలియజేశారు కళాకారులందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించినైనది బొడ్డు రాములు మాట్లాడుతూ నేను చేస్తున్న కళా సేవలను గుర్తించి నాకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ పదవికి ఎన్ని కట్ చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు కళాకారుల విభాగం రాష్ట్ర కమిటీ యెల్ల పోశెట్టి రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు గుమ్మడి రాజేశం. కనపర్తి హనుమాండ్లు. బుర్రి శంకరయ్య. మొగిళోజి లక్ష్మి రాజం. చిలుముల రమేష్. వివిధ మండలాల అధ్యక్షుల తో మహిళా కళా కారులు. కళాకారులు 100 మంది పాల్గొన్నారు





# బాధితుడికి ఎల్ఓసీ అందజేత

**ప్రజానావ, గంగాధర:**

నియోజకవర్గంలోని ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని గట్టుబుత్కూరు గ్రామానికి చెందిన బొడ్డు చంద్రశేఖర్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం బాధితుడి కుటుంబ సభ్యులకు రెండు రూ. 2,50,000 ఎల్ ఓ సి ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బొడ్డు చంద్రశేఖర్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధైర్య పడొద్దు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు .ఈ కార్యక్రమం లో డిసిసి ప్రధాన కార్యదర్శి రోమాల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బొడ్డు మహేష్, రామంచ రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి వెలిచాల జగపతిరావు

- కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు
- ఘనంగా జగపతిరావు రెండో వర్ధంతి
- వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో వేడుకలు

**ప్రజానావ, కరీంనగర్:**

పేదల పెన్నిధిగా సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత వెలిచాల జగపతిరావు చిరస్థాయిలో నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు పేర్కొన్నారు.

ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు రెండో వర్ధంతిని శనివారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు, రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు మాట్లాడుతూ జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్‌ఫెడ్ చైర్మన్ గా అత్యుత్తమ సేవలందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. నిరంతరం పేదల కోసం పరితపించిన మహా నేత జగపతిరావు అని, ఆయన అడుగుజాడల్లో



ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. రాష్ట్రంలోనే కరీంనగర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్ధిలో తీర్చిదిద్దారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో కరెంటు వెలుగుల కోసం పరితపించిన మహనీయులు జగపతిరావు అని కొనియాడారు. పట్టుదలతో అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. యువత ఆశాజ్యోతిగా నిలిచి అనేకమందికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని, వారి కుటుంబాలు ఎల్లవేళలా జగపతిరావును గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. వెలిచాల జగపతిరావు అంటేనే టైగర్ గా పేరు గడించారని, ఉదార స్వభావంతో అందరి మదిలో చిరస్మరణీయులుగా జగపతిరావు నిలిచారని వారు గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాల్లో ఎంతోమందిని రాజకీయాలకు పరిచయం చేసి ఉన్నత స్థానాలు అధిరోహించేలా కృషిచేసిన మహానేత జగపతిరావు అని వారు పేర్కొన్నారు. పేదల పెన్నిధిగా తుది శ్వాస విడిచే వరకు నిరంతరం వారి సంక్షేమ లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. జగపతిరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి జగపతిరావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, వహజుద్దీన్, తిరుపతి గౌడ్,పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు సరిళ్ల ప్రసాద్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల పద్మ ప్రకాష్, ఆకుల నర్మదా నర్సయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల వినోద శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్రశేఖర్, కోటగిరి భూమాగౌడ్, హర్ష కిరన్మాయి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, రోళ్ల సతీష్, వెలిచాల రాజేందర్ రావు యువ సేన ప్రతినిధులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, కొండ పరశురామ్ గౌడ్, గుమ్మడి రమేష్, తడకపల్లి రవీందర్, గొట్టిముక్కల బ్రహ్మాచారి, సంకినేని రానప్రతాప్, కందుల సాగర్, తదితరులు ఉన్నారు.



చేపల వేటకు వెళ్లి
# వ్యక్తి మృతి

**ప్రజానావ, నార్సింగి :**
చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఉడుత శ్రీనివాస్ (50)కు భార్య యాదమ్మ, కూతుర్లు శిరీష, శ్రీలత ఒక కొడుకు బాలరాజు ఉండగా, పెద్ద కుమార్తెకి పెళ్లి జరిపించారు. శ్రీనివాస్ భార్యా పిల్లలు మేడ్చల్‌లో పనులు చేసుకుంటూ జీవనం చేస్తుండగా అతను గ్రామంలోనే ఉంటూ మత్స్యకారుల సంఘం తరపున చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం చేపల వేట కోసం చెరువులో వల వేసి శనివారం వేకువజామున ప్రాంతంలో వలలు తీయడానికి వెళ్ళాగా చెరువులో వలలు తీస్తుండగా ఫిట్స్ రావడంతో వల చుట్టుకుని నీట మునిగి మృతి చెందాడని తెలిపారు. సంఘటనా స్థలానికి సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి తరలించి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

కరెంట్ షాక్‌తో
# రైతు మృతి



**ప్రజానావ, వెల్దుర్తి :**
ప్రమాదవశాత్తు పొలం వద్ద కరెంట్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం యశ్వంతరావుపేటలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యాదయ్య అనే రైతు తనకున్న 10 గుంటల భూమిలో వరిసాగు చేస్తున్నాడు. అడవి పందుల బారి నుంచి పంటను రక్షించుకునేందుకు ఇనుప తీగలతో కంచె ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరా అయ్యే విధంగా విద్యుత్ వైర్లను బిగించాడు. శనివారం తెల్లవారు జామున అతను పొలానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కంచెకు తగలడంతో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

# నానమ్మను హత్య చేసిన మనవడు



**ప్రజానావ, మేడ్చల్ :**
సొంత నానమ్మను మనవడు తల పగలగొట్టి హత్య చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రావల్కోల్ గ్రామంలో నివాసం ఉంటున్న బాలమ్మను ఆమె సొంత మనవడు ఇంట్లోని చిన్న సిలిండర్‌తో తల పగలగొట్టి శుక్రవారం అర్ధరాత్రి దారుణంగా హత్య చేశాడు. బందెల బాలమ్మ కుమారుడైన మధు కొడుకు ప్రశాంత్ తనకు డబ్బులు ఇవ్వాలని ఇంటి సభ్యులను కోరగా డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో కల్లు తాగి అదే మత్తులో బాలమ్మ (66)ను చిన్న గ్యాస్ సిలిండర్ తో తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిసింది.అంతకు ముందు తన తండ్రి అయిన మధును సైతం విచక్షణ రహితంగా కొట్టినట్లు సమాచారం.బాలమ్మ కొడుకు ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు నిందితుడు ప్రశాంత్ ను అదుపులోకి తీసుకున్నారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి
## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
## పీహెచ్‌సీనలో ఆకస్మిక తనిఖీ



**ప్రజానావ, మెదక్:**
అల్లాదుర్గం మండల కేంద్రంలోనీ పీహెచ్సీని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్‌ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్‌కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటి దాకా ఎన్ని చేశారని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై



వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. తడిసిన ధాన్యం





**ప్రజానావ, మెదక్:**
ఆరుకాలం పండించిన పంట తడిసి ముద్దయిన సంఘటన శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మెదక్ జిల్లా కేంద్రం పిల్లికోటల్‌లో డబుల్ బేడ్ రూమ్స్ సమీపంలో రైతులు ఆరుకాలం పండించిన పంట కోత కోసి ఆరబోయడం జరిగింది. శనివారం మధ్యాహ్నం ఒక్క సారిగా అకస్మాత్తుగా భారీ వర్షం కురవడంతో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దగా మారింది. ఈ అకాల వర్షాలు కురవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. వర్షం తగ్గిన తర్వాత రైతులు తిరిగి ధాన్యం ఆరబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా ధాన్యం పదు అవుతుందేమో అని ఆందోళన చేస్తున్నారు. అధికారులు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి తమ తిప్పలు తీర్చాలని కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంతో బయటపడ్డ
# గంజాయి గుట్టు

**ప్రజానావ, రామాయంపేట:**
మెదక్ జిల్లా రామాయంపేట 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాద ఘటనలో గంజాయి గుట్టు రట్టైంది. హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు తెల్లవారు జామున రోడ్డు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన ఒక కారు బోల్తాపడడంతో దుండగులు కారు వదిలేసి అక్కడి నుంచి పరారయ్యారు. పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులు కారు ప్రమాదాన్ని గమనించి తనిఖీ చేయగా అందులో గంజాయి మూటలు బయటపడ్డాయి. మూడు సంచుల్లో 32 ప్యాకెట్లలో 87.75 కేజీల పైగా ఎండు గంజాయిని రామయంపేట పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు
# వెలకట్టలేనివి
## మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**ప్రజానావ, మెదక్:**
అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం. 1959న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. అమరులైన సైనికులతో పాటు విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను అక్టోబర్ 21న స్మరించుకుని, నివాళులర్పిస్తారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అనునిత్యం పోరాడుతున్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉంటు న్నారంటే పోలీసులే కారణం. తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు కొంత మంది పోలీసులు ప్రాణాలను త్యాగం చేశారు. అమరులను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్‌డే) నిర్వహిస్తున్నారు.

**21 నుంచి సంస్మరణ కార్యక్రమాలు...**
పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఈ నెల 21 నుంచి 31వ వరకు



వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఓపెన్‌హౌస్ నిర్వహించి పోలీసు విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. https://forms.gle/iNv6Y5mSJjW8W1Uj7 వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తెలు గు, ఇంగ్లిష్, ఉర్దూ భాషలో వ్యాసరచన పోటీలు నిర్వ హిస్తామని ఎస్పీ వివరించారు.

# కాలం చెల్లిన విత్తనాలు అమ్మితే చర్యలు



**ప్రజానావ, దౌల్తాబాద్ :**
రైతులకు కాలం చెల్లిన విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని దుబ్బాక ఏడీఏ కాంపాటి మల్లయ్య హెచ్చరించారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులు విత్తనాలు కానీ ఎరువులు కానీ కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయాలు జరిపితే ఉపేక్షించేది లేదన్నారు. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల స్టాక్ రిజిస్టర్ విధిగా నిర్వహించాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతులకు విక్రయించినట్లయితే అటువంటి ఫర్టిలైజర్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఫెర్టిలైజర్ దుకాణాలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ కుమార్, ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## సనాతన హిందూ ధర్మాన్ని రక్షించాలి వీహెచ్‌పీ డిమాండ్

ప్రజానావ, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుంచి హిందూ దేవి- దేవతల ఆలయాలను పై మరియు పండగల పై తీవ్రవాదులు దాడులు చేయడం వల్ల హిందూ మనోభావాలు దెబ్బతింటున్నాయి కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతోన్మాదులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని హిందువుల ఆలయాలను ,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని డిప్యూటీ తాసిల్దార్ కు విశ్వ హిందూ పరిషత్ వేములవాడ తరపు న వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్ గౌరీశెట్టి శ్రీనివాస్,హరీష్, కొమురవెల్లి వికాస్,ఆడేపు శ్రీనివాస్, రాజేందర్,ఆందస్ శ్రీనివాస్,నాంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ సీఎస్ఐ చర్చిలో హైకోర్టు జడ్జి ప్రార్థనలు



## విజయ సేన్‌రెడ్డికి బార్ అసోసియేషన్ సన్మానం

ప్రజానావ, మెదక్ :

మెదక్ పట్టణంలో పర్యటించిన హైకోర్టు న్యాయమూర్తి విజయ సేనారెడ్డి కోర్టు ప్రాంగణంలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామని హైకోర్టు న్యాయమూర్తి విజయ సేన్ రెడ్డి తెలిపారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రం ఆయన కోర్టు ప్రాంగణంలో పీహెచ్సీ ని ప్రారంభించారు. అనంతరం స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కోర్టు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు కొన్ని సమస్యలు హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు బిల్డింగ్ శాంక్షన్ చేయడం గురించి, లైబ్రరీ ఏర్పాటు, న్యాయవాదులకు క్వార్టర్స్ నిర్మాణం, కోర్టులో జడ్జీలు నియమించుట, ఐదు బ్లాక్ ల బిల్డింగ్ శాంక్షన్, జడ్జి సంబంధించిన వివరాలను వినతి పత్రం రూపంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి స్పందిస్తూ తదుపరి చర్యలపై దృష్టి సారిస్తారని తెలిపారు. అనంతరం మెదక్ చర్చి లో ప్రెస్ బిటర్ ఇన్చార్జి శాంతయ్య ఆధ్వర్యంలో ఆయన హైకోర్టు న్యాయమూర్తి విజయ సేన్ రెడ్డి కి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, మెదక్ ఆర్డిఓ రమాదేవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్ధన్ రెడ్డి బాలయ్య, శ్రీనివాస్ గౌడ్, జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




# కోట్ల విలువచేసే భూమిని పుక్కిడికే కొట్టేస్తున్రు!

- ఫిలింనగర్‌లో ప్రభుత్వ భూములు మాయం
- పట్టాలను అడ్డుపెట్టుకొని పక్కనే ఉన్న సర్కారు స్థలాల కబ్జా
- స్థానిక లీడర్ల అండతో రాత్రికి రాత్రే వెలుస్తున్న ఇంటి నిర్మాణాలు?
- 'మామూలు'గా తీసుకుంటున్న అధికారులు?



ప్రజానావ, ఖైరతాబాద్:

ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తుంటే.. మరోవైపు అక్రమార్కులు ప్రభుత్వ భూములను మాయం చేస్తున్నారు. కోట్ల విలువ చేసే భూములను స్థానిక లీడర్లు, అధికారుల అండతో రాత్రికిరాత్రే కబ్జా చేస్తుండడం గమనార్హం. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ పద్మల అంబేద్కర్ నగర్‌లో గత ప్రభుత్వం 58, 59 జీఓ కింద పట్టాలను ఇచ్చింది. అధికారుల కళ్లుగప్పి కొందరు.. వారి అండదండలతో మరికొందరు.. స్థానికుల అండదండలతో ఇంకొందరు ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు ఇదే అదనుగా భావించి రాత్రికిరాత్రే ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో స్థానికులు, పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులు ఇలాగే కనిపించిన స్థలాన్ని మాయం చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్థలమనేదే ఉండదని వాపోతున్నారు.

**20రోజుల కిందటే..**

ఇదిలాఉంటే గత 20 రోజుల కిందట ఇదే పద్మల అంబేద్కర్ నగర్‌లో అధికారులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన కొన్ని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. అయితే కొన్ని ఇళ్లను మాత్రమే కూల్చివేయడంపై స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మిగతా అక్రమ ఇళ్లను ఎందుకు కూల్చడం లేదని, వారికి నాయకులు, అధికారుల అండదండలు ఉండడంతోనే మాముళ్లు తీసుకుంటూ అటువైపు కన్నెత్తి చూడడం లేదని బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే ఏరియాలో 82293/82/పీఎల్ఎన్/230 గల ఇంటికి గత ప్రభుత్వం సుమారు 50 గజాల పట్టా భూమిని ఇచ్చింది. అయితే ఆ ఇంటి యజమాని పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం 50 నుంచి 100 గజాల వరకు ఆక్రమించాడు. వీరిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సదరు యజమాని సతీమణి ప్రభుత్వ ఆశా వర్కర్‌గా పనిచేయడంతోనే అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేస్తున్న మంచి పనికి అధికారులు సహకరించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.



# ప్రజల గుమ్మం వద్దకే న్యాయ సేవలు

## హైకోర్టు న్యాయమూర్తి విజయ సేన్‌రెడ్డి

ప్రజానావ, మెదక్ :

జీవితంలో పైకి రావాలంటే కక్షలు కార్పన్యాలతో కాకుండా ప్రశాంతమైన జీవితం ప్రజలు అలవాటు చేసుకోవాలనీ హై కోర్ట్ న్యాయమూర్తి విజయ సేన్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండల కేంద్రంలో నూతన కోర్టు కాంప్లెక్స్ శిలాఫలకన్ని హైకోర్టు న్యాయమూర్తి విజయ సేన్ రెడ్డి ఆవిష్కరించి, అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్, న్యాయమూర్తి రీటా లాల్ చంద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన కు లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ శాలువా, మెమొంటో లతో సత్కరించారు. అనంతరం రీటా లాల్ చంద్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. నూతన కోర్టు కాంప్లెక్స్ లో హైకోర్టు న్యాయమూర్తి విజయసేనా రెడ్డి ఆధ్వర్యంలో రీటా లాల్ చంద్ న్యాయమూర్తిగా కోర్టు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఈ ప్రాంత వాసులకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రాంత వాసులకు శుభ దినమైన రోజు అని అన్నారు. జీవితంలో పైకి రావాలంటే కక్షలు కార్పన్యాలతో రగిలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని హితవు పలికారు.

# విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకం

## ప్రధానోపాధ్యాయుడు నెల్లూరి శేషయ్య



ప్రజానావ, దౌల్తాబాద్ :

విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకమని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరి శేషయ్య అన్నారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే సురక్ష సమావేశాన్ని శనివారం మండల కేంద్రమైన బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి విద్యార్థుల కుటుంబాలు నూటికి 99 శాతం నిరుపేద కుటుంబాలకు చెందిన వారు మాత్రమే ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించేందుకు రావడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రధానంగా ఇంటి వద్ద తమ తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే విధంగా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయ బృందం నాణ్యత కలిగి ఉంటారన్నారు. తరగతి గదిలో బోధించిన పాఠ్య అంశాలను తల్లిదండ్రులు తమ పిల్లలతో చర్చించుకున్నప్పుడే విద్యార్థులలో ప్రతిభ బయటకు వస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులు కేవలం ఎనిమిది గంటలు మాత్రమే ఉంటారని, మిగతా సమయం పూర్తిగా తల్లిదండ్రుల వద్ద ఉంటారన్నారు. అదే మాదిరిగా విద్యార్థి విద్యార్థుల కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించే కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ప్రతి రోజు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశం ప్రతి మాసంలో ఒకసారి నిర్వహించడం మూలంగా విద్యార్థుల ప్రాముఖ్యత బయటకు వస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులుచ వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి



ప్రజానావ, మెదక్ :

ఏడుపాయల వన దుర్గ అమ్మవారిని హై కోర్ట్ జడ్జి జస్టిస్ విజయసేన్‌రెడ్డి దర్శించుకున్నారు. శనివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసాన్‌పల్లి గ్రామం ముందుగా హరిత హోటల్‌లో హై కోర్ట్ జడ్జి విజయసేన్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీశారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ఎస్పీ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాతను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మెదక్ జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి రీటాలాల్‌చంద్, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్, చిరంజీవి, రవిగౌడ్, జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవెన్యూ సంబంధిత అధికారులు



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

## సిద్ధిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజానావ, దౌల్తాబాద్ :

విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను వినూత్న కార్యక్రమాల ద్వారా సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికితీస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ బి.భాగ్యలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఏ బాసిత్ మాట్లాడుతూ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బాలుర మరుగుదొడ్లు, ఇతర భౌతిక వసతుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పాఠశాలలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపిస్తోందని, డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయులల నియామకంలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న జిల్లా విద్యాధికారికి అలాగే సమావేశానికి హాజరైన 40 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# నవ్వు శాస్త్రం

**నవ్వటం ఒక భోగం! అతిశయోక్తిలా అనిపించినా ఇది నిజం. ఇప్పుడు చాలామంది జీవితాల్లో నవ్వటమనేది కనుమరుగవుతోంది. రోజుకు ఒక్కసారైనా నవ్వనివారు ఎందరో. ఇది లోపిస్తే శారీరక, మానసిక ఆరోగ్యాలు కుంటుపడటం ఖాయం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఇటీవల జపాన్‌లోని ఒక స్థానిక ప్రభుత్వం రోజుకు ఒకసారైనా నవ్వాలని ప్రజలను ఆదేశిస్తూ ఏకంగా చట్టాన్నే చేసింది. నిజానికి నవ్వూ ఒక భావోద్వేగమే. దీన్ని సైన్స్ కూడా బలపరుస్తుంది. దీంతో శారీరక, భావోద్వేగ, మానసిక ఆరోగ్యం ముడిపడి ఉన్నాయని అధ్యయనాలు ఘోషిస్తున్నాయి. మానవ సంబంధాలు సైతం దీంతో ముడిపడినవే. మరి నవ్వు వెనకాల ఉన్న శాస్త్రీయ సంగతులేంటో తెలుసుకుందామా.**



నవ్వు, హాస్యం అన్ని సమాజాల్లోనూ ఉంది. మనుషులే కాదు.. కోతులు, ఎలుకల వంటి జంతువులూ నవ్వుతాయి. నవ్వు విషయంలో పరిణామక్రమం పాత్ర ఉందనటానికిదే నిదర్శనం. పరిణామక్రమంలో భాగంగా సామాజిక బంధం రూపంలో జంతువుల్లో నవ్వు పుట్టుకొచ్చిందంటారు. ఆనందం, సంతోషం వ్యక్తం చేయటానికి అవి దీన్ని వాడుకుంటూ వస్తున్నాయి. చక్కిలిగిలి పెట్టినప్పుడు, శారీరకంగా సన్నిహితంగా ఉన్నప్పుడు కూడా చాలా క్షీరదాలు నవ్వుతాయి. మనమూ చక్కిలిగిలి పెట్టినప్పుడు నవ్వకుండా ఉండలేం. అయితే మనుషులు నవ్వటానికి శారీరక ప్రేరణేమీ అవసరం లేదు. కబుర్లు, సందేశాలకు సంకేతంగా మనుషుల్లో నవ్వు పరిణామం చెందిందని భావిస్తుంటారు. వేలాది ఏళ్ల క్రితం ఒక సమూహంగా కలిసి ఉండటానికి ఇది జిగురు మాదిరిగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. 'అంతా బాగానే ఉంది, ప్రశాంతంగా ఉండొచ్చని.. చుట్టుపక్కల జరుగుతున్న విషయాలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేద'ని సమూహానికి తెలియజేసే బాహ్య సంకేతంగా నవ్వును వాడుకున్నారు. ఇలా మనిషి సమూహాలుగా జీవిస్తున్న రోజుల్లో మనుగడ సాగించటానికి నవ్వు గొప్ప సాధనంగా ఉపయోగపడింది. శతాబ్దాలుగా మెదడు ఈ అనుసంధానాలను కాపాడుకుంటూ వస్తోంది. కాబట్టే ఇప్పటికీ ఆహ్లాద, వినోద, ఆశ్చర్య, అద్భుత విషయాల గురించి వినగానే నవ్వుకుంటున్నాం. నవ్వు సార్వత్రికం, విశ్వవ్యాప్తం. అలాగని ఒక అంశం మీద అన్ని సంస్కృతుల వాళ్లూ ఒకేలా నవ్వుతారని చెప్పలేం.

**ఆదిమ శబ్దం**

ఓస్ నవ్వే కదాని అనిపించినా ఇదో సంక్లిష్ట ప్రక్రియ. మెదడు, శరీరంలోని చాలా భాగాలు ఇందులో పాలు పంచుకుంటాయి. మనకు అందే శబ్దాలు, చప్పుళ్ల సమాచారంతో కూడిన వేర్వేరు అంశాలను మెదడులో నుదుటి వద్ద ఉండే భాగం (ఫ్రాంటల్ లోబ్) గ్రహించి, అంచనా వేస్తుంది. తర్వాత అది వినోద భరితమైనదా? కాదా? అని నిర్ణయిస్తుంది. ఇది ఆనందం, భయం వంటి భావాలను పర్యవేక్షించే వ్యవస్థ (లింబిక్ సిస్టమ్)లో భావోద్వేగ ప్రతిస్పందనలను ప్రేరేపిస్తుంది. తర్వాత శరీర ప్రతిస్పందనలను నియంత్రించే భాగం (మోటార్ కార్టెక్స్) ఉత్తేజితమవుతుంది. దీంతో పెదవులు సాచి చిరునవ్వు నవ్వటమో, బిగ్గరగా పగలబడి నవ్వటమో చేస్తాం. నవ్వటం మొదలు పెట్టినప్పుడు పక్కటెముకల గూడు చాలా వేగంగా, చాలా ఎక్కువగా సంకోచిస్తుంది. దీంతో హ్హా.. హ్హా.. హ్హా.. అనే శబ్దంతో ఒక్కపెట్టున గాలి బయటకు వస్తుంది. చప్పుడు చేయటానికి ఇదో అతి పురాతనమైన విధానం. నవ్వినప్పుడు మెదడు లోపల ప్రసారమయ్యే ఎండార్ఫిన్లలో మార్పులు ఏర్పడతాయి. ఇది నొప్పిని తగ్గించే భావనను కలిగిస్తుంది. నవ్వుతున్నకొద్దీ అడ్రినల్ హార్మోన్ మోతాదులు తగ్గుతూ వస్తాయి. క్రమంగా ఒత్తిడి కారక కార్టిజోల్ హార్మోన్ స్థాయులూ పడిపోతాయి. ఫలితంగా మానసిక స్థితి మెరుగవుతుంది. ఒత్తిడికి అతిగా స్పందించకుండా నవ్వు అడ్డు పడుతుంది. ఆహ్లాదకరమైన భావన కలిగిస్తుంది. అందుకేనేమో మనిషి కావాలనే హాస్యాన్ని పండించుకోవటం నేర్చుకున్నాడు.

**అసంకల్పితం, సంకల్పితం**

ఎవరైనా జోక్ వేసినప్పుడో, హాస్య భరిత సన్నివేశాలు చూస్తున్నప్పుడో అప్పటికప్పుడు, హఠాత్తుగా, అసంకల్పితంగా నవ్వుతుంటాం కదా. ఇలాంటి భావోద్వేగంతో కూడిన నవ్వు స్వచ్ఛమైన, నిజమైన ఆనందానికి సంకేతం. ఇది పిల్లల్లో లేదా చక్కిలిగిలి పెట్టినప్పుడో చూస్తుంటాం. దీన్ని డూషెన్ నవ్వు అని పిలుచుకుంటారు. దీనికి భిన్నమైంది నాన్ డూషేన్ నవ్వు. ఇది తెచ్చిపెట్టుకునే నవ్వు. ఇందులో తక్షణ భావోద్వేగం తక్కువ. సామాజిక వ్యూహంగా దీన్ని వాడుకుంటుంటారు. ఉదాహరణకు మాట్లాడేటప్పుడు విరామం కోసం నవ్వటం. మాటలు వినోదాత్మకంగా లేకపోయినా దీన్ని ప్రయోగిస్తుంటారు. ఈ రెండు రకాల నవ్వుల్లో ముఖ కవళికలు, నాడీ సమాచార మార్గాలు వేర్వేరుగానూ ఉంటాయి. అసంకల్పిత నవ్వు మస్తిష్క మూలం, లింబిక్ వ్యవస్థ నుంచి.. కావాలని నవ్వటం ఫ్రాంటల్ లోబ్ నుంచి పుట్టుకొస్తాయి. హఠాత్తుగా వచ్చే నవ్వుకు మూలం ఆదిమ మానవుల ఆటలు. ఇలాంటి నవ్వులో వచ్చే శబ్దం జంతువుల ఆరుపులనూ తలపిస్తుండటం గమనార్హం. కావాలని నవ్వటం తర్వాత కాలంలో నలుగురితో చర్చించటం, అప్రతిష్ఠపాలు చేయటం, ఎగతాళి చేయటంతో అబ్బింది.

**వినోదం ఎందుకు కలుగుతుంది?**

మానసిక నిపుణులు, హాస్య నటులు ప్రయత్నించినప్పటికీ వినోదాన్ని కలిగించే సార్వత్రిక సూత్రాన్ని కనుక్కోలేకపోయారు. కొన్నిసార్లు ఇతరుల దురవస్థ, బాధలను చూసి నవ్వు పుట్టొచ్చు. ఇది అసమంజసంగా, అసంబద్ధంగా అనిపించొచ్చు గానీ అవతలివారి మనసులను నొప్పించని విధంగానే ఉంటుంది. కొన్నిసార్లు కొన్ని శబ్దాలు, పదాలే సహజంగా నవ్వు తెప్పించొచ్చు. నవ్వు అన్నివేళలా నిజమైన భావనలతోనే రాకపోవచ్చు. చుట్టుపక్కల వారికి ప్రదర్శించటానికీ నవ్వాల్సి రావొచ్చు. ఒత్తిడితో కూడిన పరిస్థితులు సద్దుమణగటానికి నవ్వొచ్చు. గంభీర వాతావరణాన్ని తేలిక పరచటానికి జోక్‌లు వేయొచ్చు. అయితే ఇది అన్నిసార్లూ పనిచేస్తుందని చెప్పలేం. అవతలి వ్యక్తులు మనతో కలిసి నవ్వినప్పుడే ఫలిస్తుంది. కొస విరుపు (పంచ్ లైన్) పనిచేయనప్పుడు దాన్ని వేసినవారికిది బాగా అనుభవమే. నవ్వుకు చీకటి కోణమూ ఉంది. అనుచితంగా, అకారణంగా నవ్వటం విషయగ్రహణలో ఏదో తేడా ఉందనటానికి సంకేతం కావొచ్చు. ఇతరుల మాదిరిగా హాస్యానికి స్పందించకపోవటం, అనుచిత సందర్భాల్లో నవ్వటం డిమెన్షియా తొలి లక్షణమని ఒక అధ్యయనం పేర్కొంటోంది మరి.

**దాంపత్య బంధం బలోపేతం**

సామాజిక సంబంధాల విషయంలోనే కాదు.. జీవిత భాగస్వాముల మధ్య బంధంలోనూ నవ్వు జిగురు మాదిరిగా ఉపయోగపడుతుండటం విశేషం. నవ్వుతో దంపతుల మధ్య సన్నిహిత సంబంధం బలోపేతం అవుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా నిర్వహించిన అధ్యయనంలో బయటపడింది. తృప్తి పడిన జంటలు ఎక్కువగా, అసంతృప్తి గల జంటలు తక్కువగా నవ్వుతున్నట్టు వెల్లడైంది. మరో ప్రయోగంలో పరిశోధకులు దంపతులను వారి సంబంధాల్లో ఎదురవుతున్న చిక్కులు, ఇబ్బందుల గురించి చర్చించమని చెప్పారు. వేర్వేరు మానసిక, భావోద్వేగ ప్రతిస్పందనలను పాలీగ్రాఫ్‌తో పరిశీలించారు. ఒత్తిడితో కూడిన అంశాల గురించి మాట్లాడే సమయంలో నవ్వటం వల్ల సానుకూల భావోద్వేగాలు మరింత ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించారు. ఇది వెంటనే ఒత్తిడిని తగ్గిస్తుంది కాబట్టి భాగస్వాములు తమ మధ్య ఆనందంగా సంబంధాలు కొనసాగించటానికి, ఎక్కువ కాలం కలిసి జీవించటానికి వీలవుతోందనీ పరిశోధకులు వివరిస్తున్నారు. భాగస్వాములు అన్యోన్యంగా, మనసు విప్పి మాట్లాడుకుంటున్నారనటానికి నవ్వు ఒక సంకేతం. ఒత్తిడిని కలగజేసే పరిస్థితుల్లోనూ సంబంధాలను కొనసాగించటానికి, కష్ట సుఖాలను కలబోసుకోవటానికి నవ్వు దోహదం చేస్తోందని చెబుతున్నారు. తృప్తితో కూడిన అనుబంధాలు కొనసాగటానికిది అతి ముఖ్యమైంది కావటం విశేషం.

**అంటువ్యాధిలా..**

ఒంటరిగా ఉన్నప్పటి కన్నా ఇతరులతో కలిసి ఉన్నప్పుడు 30 రెట్లు ఎక్కువగా నవ్వు వస్తుంది. దీన్ని అంటువ్యాధి లాంటిదనీ చెప్పుకోవచ్చు. ఎవరైనా నవ్వుతున్నట్టు వినిపిస్తే నవ్వే అవకాశం ఎక్కువ. మెదడులో ఎండార్ఫిన్లు ప్రసరిస్తున్నప్పుడు హాయి భావన కలుగుతుంది. నవ్వుతున్నప్పుడు లోపలికి ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్‌ను తీసుకుంటాం. దీంతో శరీరంలోని కణాలతో పాటు మెదడుకూ మరింత ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. అందువల్ల హాయిగా ఉండటానికి నవ్వును ఒక ఔషధంగా అభివర్ణించినా అతిశయోక్తి కాదు. పైగా ఇది ఉచితం కూడా. ఇతరత్రా ప్రయోజనాలనూ అందించే నవ్వును చులకనగా చూడటం, పనికిరానిదని భావించటం తగదు. నవ్వు పుట్టించే సందర్భాలు ఏవైనా ప్రయోజనాలు మాత్రం ఒకటే. నవ్వుతో కలిగే లాభాలను పొందటానికి హాస్య సినిమాలు, కార్టూన్లు చూడటం, హాస్య కథలు చదవటం వంటివి చేయొచ్చు. కానీ నవ్వుల మూలంగా ఇతరులతో ఏర్పడే సంబంధాలతో ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని తెలుసుకోవాలి.

### లాభాలు ఎన్నెన్నో..

- వ్యక్తిగత, సామాజిక బంధాల్లోనే కాదు.. ఆరోగ్యపరంగానూ నవ్వు చాలా ప్రయోజనాలు చేకూరుస్తుంది.
- నవ్వుతో శరీరమంతా వదులవుతుంది. మనసారా నవ్విన తర్వాత 45 నిమిషాల వరకూ కండరాలు వదులవుతాయి.
- నవ్వుతో రోగనిరోధక కణాల సంఖ్య, ఇన్ఫెక్షన్లతో పోరాడే యాంటీబాడీల సంఖ్య పెరుగుతుంది. ఫలితంగా జబ్బులను ఎదుర్కొనే శక్తి ఇనుమడిస్తుంది.
- నవ్వుతో రక్తనాళాల పనితీరు మెరుగవుతుంది. రక్త ప్రసరణ పుంజుకుంటుంది. ఇది గుండెపోటు వంటి జబ్బుల నుంచి కాపాడుతుంది.
- రోజుకు 10-15 నిమిషాల సేపు నవ్వితే సుమారు 40 కేలరీలు ఖర్చవుతున్నట్టు ఒక అధ్యయనం చెబుతోంది. ఇవి ఏడాదిలో దాదాపు 2 కిలోల బరువు తగ్గటంతో సమానం.
- అంతగా నవ్వనివారితో పోలిస్తే తరచూ నవ్వేవారు ఎక్కువ కాలం జీవిస్తున్నట్టు నార్వేలో నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. క్యాన్సర్ బాధితుల్లో దీని ప్రభావం మరింత ఎక్కువగా ఉండటం విశేషం.



# అయినా.. బరువు తగ్గలేదంటే..!

కొందరుంటారు.. గంటలకొద్దీ వ్యాయామం చేస్తుంటారు.. ఏళ్ల కొద్దీ కొనసాగిస్తుంటారు. అయినా అదేంటో గానీ బరువు మాత్రం తగ్గరు. ఎందుకిలా అంటే..

**ఒత్తిడి:** రకరకాల ఒత్తిళ్లలో ఉన్నప్పుడు మన బాడీ 'సర్వైవల్ మోడ్' లోకి వెళ్లిపోతుంది. ఈ సమయంలో 'కార్టిజాల్' హార్మోను అత్యధికంగా విడుదలవుతుంది. దీని కారణంగా విపరీతమైన ఆకలి వేస్తుంది. ఈ ధ్యాసలో ఎడాపెడా తినేస్తుంటే, ఇక ఎన్ని వ్యాయమాలు చేసి ఏం లాభం? ఒత్తిడితో ఉన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరుగుతాయి. ఇది దీర్ఘకాలంలో కొవ్వుగా మారుతుంది. బరువు పెరుగుతాం. ఈ సైకిల్‌కి అడ్డుకట్ట వేయాలంటే మనసు, శరీరాన్ని స్వాధీనంలో ఉంచే యోగా లాంటివాటిని దినచర్యలో భాగం చేసుకోవాల్సిందే.

**నిద్ర:** ప్రతి ఒక్కరికీ కనీసం ఏడు గంటలైనా నాణ్యమైన నిద్ర ఉండాల్సిందే అంటారు నిపుణులు. నిద్రలేమితో ఊబకాయం ముప్పు ఉండటమే కాదు.. మధుమేహం వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇది మెటబాలిజమ్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అతిగా ఆకలి పెంచేస్తుంది. మొత్తమ్మీద ఇది బరువు తగ్గాలనే లక్ష్యానికి ఎసరు పెడుతుంది.

**అతి వ్యాయామం:** వ్యాయామం మంచిదేగానీ.. అతి అయితే ముప్పే అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఆరోగ్యవంతుడైన ఒక వ్యక్తికి వారానికి 150 నిమిషాలు మోస్తరు ఏరోబిక్ కసరత్తులు, 75 నిమిషాలు కఠిన వ్యాయామాలు చాలంటోంది. అదీ కాకుండా శరీర తీరుని బట్టి ఒక్కొక్కరికి ఒక్కోరకం వ్యాయామం అవసరం. ఈ సూచనలు పాటించకపోయినా ఫలితం ఉండదు.

**జన్యుపరంగా:** కఠోర కసరత్తులు చేసినా, సరైన ఆహారం తీసుకున్నా, నిపుణులు చెప్పిన కిటుకులన్నీ పాటిస్తున్నా.. కొందరు బరువు తగ్గరు. దీనికి కారణం జన్యుపరమైన లక్షణాలు. ఇలాంటి వాళ్లు ఎంత కష్టపడ్డా తమ పెద్దలలాగ బొద్దుగానే ఉంటారు. వీళ్లు సిక్స్‌ప్యాక్‌లు, టోన్డ్ బాడీల జోలికి వెళ్లకుండా ఫిట్‌నెస్‌పై దృష్టి పెడితే చాలు.



# మీరు ఏ తరహా?

**పనిమంతులు.. పని ఎగ్గొట్టేవారు.. పని పట్టనట్టు ఉండేవారు.. పని చేస్తున్నట్టు నటించేవారు.. అబ్బో ఉద్యోగుల్లో చాలా రకాలే ఉంటారు. వాళ్ల మనస్తత్వం, చేసే పనిని బట్టి ఇదిగో ఇలా వివరంగా, స్పష్టంగా చెప్పకోవచ్చు. ఇందులో మీరు ఏ కోవకు చెందుతారో తెలుసుకోండి.**

**అచీవర్:** రేపటికల్లా పని పూర్తి చేయాలంటే ఈ పూటకే ముగించే రకం. వేగం ఎక్కువ. సంస్థ ఎదుగుదలలో నా పాత్ర ఉండి తీరాల్సిందే అనుకునే బాపతు. అన్ని పనుల్లో తల దూర్చేసి వాటినీ పూర్తి చేసేస్తారు.

**ఎక్స్‌పర్ట్:** పని సంగతి పక్కన పెడితే ఆ సబ్జెక్ట్ లేదా ప్రాజెక్టులో గట్టి పట్టున్నవాళ్లు. అందులో ఏవైనా చిక్కు ముళ్లు వస్తే విప్పుతీయడం వీళ్లకి మంచి నీళ్లు తాగినంత తేలిక. సహోద్యోగులకు సందేహాలుంటే చిటికెలో తీర్చేస్తారు.

**టీం ప్లేయర్:** ఈరోజు 'హాయ్' అని పరిచయం చేసుకొని, రేపటికల్లా 'ఏరా' అనేంత చొరవ తీసుకునే రకం. పనిలో బాధ్యతగా ఉంటారు. ఇతరులకు సహకరిస్తారు.. బృందం పరుగులు తీయడంలో ముందుంటారు.

**ఇన్నోవేటర్:** 'ఎప్పుడొచ్చాం అన్నది ముఖ్యం కాదన్నయ్యా.. బుల్లెట్ దిగిందా, లేదా?' అనే డైలాగ్‌కి బ్రాండ్ అంబాసిడర్లు. పనిలో ప్రతిసారీ కొత్తదనం, సృజనాత్మకత చూపించాలి అనుకుంటారు. కంఫర్ట్ జోన్ నుంచి బయటికొచ్చేందుకు ఏమాత్రం సంకోచించరు.

**లీడర్:** ఆజ్ఞలు వేస్తూ, తప్పులు వెతికే వాళ్లు బాస్ లేదా మేనేజర్ అయితే చేయి పట్టుకొని నడిపించేవాడు లీడర్. వైఫల్యాలకు తను బాధ్యత వహిస్తూ, విజయంలో అందరికీ భాగం ఇస్తాడు. సహచరుల్లో నిత్యం స్ఫూర్తి నింపుతూ, లక్ష్య సాధనకు నిరంతరం శ్రమిస్తుంటాడు.

**డిస్ఎంగేజ్డ్:** పని చేయాలన్న మూడ్, ఉత్సాహం ఏమాత్రం లేని బద్ధకిస్టులు. అప్పగించిన విధుల్ని ఏదో తూతూమంత్రంగా అయిందనిపిస్తుంటారు. మాటలతో కోటలు కడుతూ పనికి ఎగనామం పెట్టే బాపతు.



# ఉద్యోగ ఎరలో పడొద్దు!

**పెద్ద ఉద్యోగం వచ్చిందంటూ వాట్సప్‌లో సందేశం అందిందా? భారీగా జీతమిస్తామని ఊరిస్తోందా? వీలైన సమయాల్లోనే, ఎక్కడి నుంచైనా పని చేయొచ్చని ఆహ్వానిస్తోందా? అయితే అది రిక్రూట్‌మెంట్ కుంభకోణం కావొచ్చు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి ఉద్యోగ 'ఎర'లు ఎక్కువవుతున్నాయి. ఏమరపాటుతో ఉంటే మోసగాళ్ల వలలో పడిపోవటం ఖాయం. ఉద్యోగం మాట దేవుడెరుగు. డబ్బులు పోగొట్టుకునే ప్రమాదముంది. ఇలాంటి మోసాల నుంచి తప్పించుకునేదెలా?**







ఇప్పుడు సామాజిక మాధ్యమాలదే హవా. వాట్సప్ వంటివి రోజువారీ జీవితంలో భాగంగా మారాయి. పుట్టినరోజులు, పండుగల శుభాకాంక్షల దగ్గరి నుంచి ఆన్‌లైన్ అంగళ్ల డెలివరీ సమాచారం వరకూ అన్నీ వీటి ద్వారానే అందుతున్నాయి. అనుక్షణం మన వెంటే ఉంటూ స్నేహితులు, తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులతో ముచ్చటించుకునే వేదికలుగా స్థిరపడ్డాయి. వ్యాపారాలకూ ఉపయోగపడుతున్నాయి. ఇలాంటి విస్తృత వేదికల్లో తెలిసినవారి నుంచి ఉద్యోగ సమాచారం, ఆహ్వానాలు అందటం మామూలే. కానీ అజ్ఞాత వ్యక్తులు, సంస్థల నుంచి వస్తే మాత్రం అనుమానించాల్సిందే. అది మోసం కావొచ్చు. మెటా సంస్థ గోప్యత, భద్రతను ఎప్పటికప్పుడు మెరుగు పరుస్తున్నప్పటికీ ఇటీవల వాట్సప్‌లో రిక్రూట్‌మెంట్ మోసాలు బాగా పెరిగి పోయాయి. అపరిచిత వ్యక్తులను చేరుకోవటానికి మోసగాళ్లకు ఇది తేలికైన మార్గంగానూ మారిపోయింది.

**ఎలా గుర్తించాలి?**

'ఫలానా సంస్థ పర్సనల్ మేనేజర్‌ని. ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగులను నియమిస్తున్నాం. రోజుకు కొద్ది గంటలు పనిచేస్తే చాలు. భారీగా జీతమిస్తాం. ఇష్టముంటే ఈ నంబరుకు కాల్ చేయండి. లేదా లింకును క్లిక్ చేయండి.' రిక్రూట్‌మెంట్ మోసాల మెసేజ్‌లు ఇలాగే ఊరించి, వలలో పడేసుకోవటానికి ప్రయత్నిస్తాయి. కొత్తగా ఉద్యోగాల కోసం వెతికేవారు, ఇప్పటికే ఉద్యోగాల కోసం వెతికి వేసారినవారు వీటికి బాగా ఆకర్షితుల వుతుంటారు. విశ్వసనీయమైన కంపెనీలేవీ ముందుగా ఫోన్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించకుండా నేరుగా సోషల్ మీడియాలో ఉద్యోగాలను ఆఫర్ చేయవనే సంగతిని అంతా తెలుసుకోవాలి. మోసగాళ్లు అవి నిజమైన ఉద్యోగ ఆహ్వానాలేనని నమ్మించటంలో బాగా ఆరితేరిపోయారనీ గ్రహించాలి. ప్రముఖ కంపెనీ ప్రొఫైల్ పిక్చర్‌నూ వాడుకోవచ్చు. తాను కంపెనీలో ఉన్నతాధికారిననీ చెప్పుకోవచ్చు. ఇలాంటి ఆహ్వానాలు వచ్చినప్పుడు ఆన్‌లైన్‌లో కంపెనీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఫోన్ నంబరును తెలుసుకొని, దానికి ఫోన్ చేయాలి. వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలి. ఏదైనా అనుమానం వస్తే దూరం పెట్టేయాలి.

**ప్రతిస్పందించారో.. అంతే**

మరీ ఎక్కువ జీతంతో ఊరించే అయాచిత ఉద్యోగ ఆహ్వానాలకు స్పందించొద్దు. ముఖ్యంగా వ్యక్తిగత వివరాలు అడుగుతున్నా, తక్కువ కాలమే అందుబాటులో ఉంటుందంటూ త్వరగా అప్లయి చేసుకోవాలని తొందర పెట్టినా అనుమానించాలి. ఇవి మోసాలకు స్పష్టమైన సంకేతాలని తెలుసుకోవాలి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులు కావొద్దు. అప్లయి చేసే ముందు ఆ ఆఫర్ ఎక్కడి నుంచి వచ్చిందో ధ్రువీకరించుకోవటం తప్పనిసరి.

**అంతర్జాతీయ ఉద్యోగాల ఎరతో**

విదేశాల్లో పనిచేయాలనే కోరిక గలవారిని దృష్టిలో పెట్టుకొని వాట్సప్‌లో తరచూ అంతర్జాతీయ ఉద్యోగాల ఆహ్వానాలు అందటమూ చూస్తుంటాం. అంతర్జాతీయ ఫోన్ నంబరుతో మెసేజ్ వస్తే ఎవరికైనా ఉత్సాహంగానే ఉంటుంది. కానీ 99% సందర్భాల్లో అవి మోసపూరితమైనవే అయ్యింటాయి. నేరగాళ్లు అప్లికేషన్, రిజిస్ట్రేషన్ రుసుము పేరుతో డబ్బులు గుంజటానికి ప్రయత్నిస్తుంటారు. విశ్వసనీయ సంస్థలు తమ కంపెనీలో చేరాలని ఎవరినీ డబ్బులు అడగవు. ఒకవేళ ఉద్యోగులను వేరే చోటుకు మారిస్తే కంపెనీలే తగు ఏర్పాట్లు చేస్తాయి. కాబట్టి అంతర్జాతీయ ఉద్యోగ ఆఫర్లు వస్తే ఆ కాంటాక్టులను బ్లాక్ చేయటం ఉత్తమం.

**ఊరించే మాటలకు మోసపోవద్దు**

అధిక జీతాలు ఇస్తామనే కాదు.. వీలైనప్పుడే పని చేయండి, ఎక్కడి నుంచైనా పని చేయండి అంటూ ఊరించే ఆహ్వానాలతోనూ మోసగాళ్లు బురిడీ కొట్టిస్తుంటారు. కొన్ని కంపెనీలు ఇలాంటి సదుపాయాలు కల్పించే మాట నిజమే అయినా కేవలం వాట్సప్ ద్వారా సందేశాలు పంపించవు. ఇలాంటి వాటిని మోసగాళ్లు మనల్ని నమ్మించటానికి వేసే ఎత్తులుగానే పరిగణించాలి.

**అంగటి సరుకులా వ్యక్తిగత వివరాలు**

ప్రస్తుత డిజిటల్ యుగంలో గోప్యతకు దాదాపు చోటే లేదనుకోవాలి. కొన్ని వేల రూపాయలకే పెద్దఎత్తున ఫోన్ నంబర్లు, ఈమెయిల్ చిరునామాలు అమ్మటం చూస్తూనే ఉన్నాం. వీటిని మోసగాళ్లు కొని భారీ ఎత్తున ప్రజలకు గాలం వేస్తుంటారు. ఒకట్రెండు శాతం మందైనా వలలో పడకపోరని భావిస్తుంటారు. దురదృష్టం కొద్దీ చాలామంది ఈ మోసగాళ్ల వలలో పడి, డబ్బులు పోగొట్టుకుంటున్నారు. మీరూ వీరి జాబితాలో చేరుతారో లేదోననేది మీ చేతుల్లోనే ఉందని తెలుసుకోవాలి.

**అంతర్జాతీయ ఉద్యోగాల ఎరతో**

ఆన్‌లైన్ మోసగాళ్లు రోజురోజుకీ తెలివి మీరుతున్నారు. అధికారికమైనవని అనిపించేలా కంపెనీ లెటర్‌హెడ్‌తోనూ ఉద్యోగ ఆహ్వానాల మెసేజ్‌లు పంపిస్తుంటారు. నిజంగా నమ్మించేలా మెసేజ్‌లు పంపుతుంటారు. అత్యవసరంగా ఉద్యోగం కావాల్సినవారు వీటిని గుర్తించలేక, వలలో పడిపోతుంటారు. నిజానికి ఇంటర్వ్యూ లేదా సంప్రదింపుల విధివిధానాలు లేకుండా విశ్వసనీయమైన కంపెనీలు ఆఫర్ లెటర్లను పంపించవని గుర్తించాలి. అంతకుముందు ఎలాంటి సంప్రదింపులు జరపకపోయినా ఆఫర్ లెటర్ వస్తే మోసమేనని అనుకోవాలి. కొత్త ఉద్యోగం పొందటం అటుంచండి. ఉన్న డబ్బులు కోల్పోయే ప్రమాదముంది.

**ఒకటికి రెండు సార్లు ఆచితూచి**

వాట్సప్‌లో అందిన ఉద్యోగ ఆహ్వానం ఎంత నమ్మకమైనదని అనిపించినా ఒకటికి రెండు సార్లు ఆచితూచి వ్యవహరించాలి. అలాంటి కంపెనీ నిజంగా ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. ముఖ్యంగా ఏదైనా ప్రత్యేకమైన ఆఫర్ ఇస్తే తప్పకుండా అనుమానించాలి. ఆ కంపెనీ నంబరును నెట్‌లో వెతికి, కాల్ చేయాలి. ఏ విషయమూ తేల్చుకోలేనప్పుడు స్నేహితులు, కుటుంబ సభ్యులతో చర్చించి, అభిప్రాయం తీసుకోవాలి.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# సామ్రాజ్యాలను నాశనం చేసే శక్తి

'మా ప్రపంచం నుంచి సోదరీమణులకు సంబంధించిన ప్రతీ గుర్తును చెరిపేయాలనుకుంటున్నాం. దాని కోసం ఓ గొప్ప శక్తిని నాకు బహుమతిగా ఇచ్చారు' అంటూ తన రాబోయే హాలీవుడ్ వెబ్‌సిరీస్ 'డ్యూన్:ప్రొఫెసీ' ప్రపంచాన్ని పరిచయం చేసింది బాలీవుడ్ నటి టబు. ఇందులో సిస్టర్ ఫ్రాన్సెస్కా అనే ఓ శక్తిమంతమైన పాత్రలో కనిపించనుందామె. డయాన్ అడెముజాన్, అలిసన్ షాప్‌కర్ దీన్ని రూపొందిస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ విడుదల తేదీని తెలుపుతూ.. ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది టబు. 'ఆశక్తి సామ్రాజ్యాలను నాశనం చేయగలదు' లాంటి సంభాషణలతో సాగుతున్న ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగుతోంది. 'సిస్టర్ హుడ్ ఆఫ్ డ్యూన్' అనే నవల ఆధారంగా తీర్చిదిద్దిన ఈ సిరీస్‌లో..మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హర్కొనెస్ సిస్టర్స్ ఎలా పోరాడారనేది చూపించనున్నారు. ఎమిలీ వాట్సన్, ఒలివియా విలియమ్స్, ట్రావిస్ ఫిమ్మెల్ తదితరులు ఈ సిరీస్‌లో నటిస్తున్నారు. వచ్చే నెల 18న విడుదల కానుంది సిరీస్.




# 'కేసీఆర్' ట్రైలర్ రిలీజ్

జబర్దస్త్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ.. నిర్మిస్తున్న తాజా చిత్రం 'కేసీఆర్' (కేశవ చంద్ర రమావత్). ఈ సినిమాకు 'గరుడ వేగ' అంజి దర్శకత్వం వహిస్తుండగా.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి 'తెలంగాణ తేజం' అంటూ సాగే పాటను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఈ ట్రైలర్ చూస్తుంటే.. తెలంగాణలోని తండాలలో బ్రతికే ప్రజల జీవితాల నేపథ్యంలో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇంట్రెస్టింగ్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు లిరిక్స్ గోరేటి వెంకన్నతో పాటు కాసర్ల శ్యామ్ అందిస్తున్నారు. తనికెళ్ల భరణి, తాగుబోతు రమేష్, కృష్ణ బగవాన్, జబర్దస్త్ ఫేమ్ ధనరాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





# 'జనక అయితే గనక' ఎంత కలెక్ట్ చేసిందంటే..

సుహాస్ హీరోగా సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'జనక అయితే గనక'. విపిన్ సంగీర్తన హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 12న విడుదలైంది. 'దిల్ రాజు ప్రొడక్షన్స్' బ్యానర్ పై హన్షిత రెడ్డి , హర్షిత్ రెడ్డిలు నిర్మించారు. కం*మ్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకుల నుండి పాజిటివ్ రెస్పాన్స్ ను రాబట్టుకుంది. కానీ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెద్దగా రావడం లేదు.'జనక అయితే గనక' చిత్రానికి రూ.3.5 కోట్లు థియేట్రికల్ బిజినెస్ జరిగింది. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.4 కోట్ల షేర్ ను రాబట్టాల్సి ఉంది. మొదటి వారం ఈ సినిమా రూ.2.32 కోట్ల షేర్ ను మాత్రమే రాబట్టింది. బ్రేక్ ఈవెన్ కి మరో రూ.1.68 కోట్ల షేర్ ను రాబట్టాల్సి ఉంది. రెండో వీకెండ్ ని గట్టిగా వాడుకుంటే తప్ప బ్రేక్ ఈవెన్ అవ్వడం కష్టమే అని చెప్పాలి.



# సీక్వెల్‌పై చాలా సంతోషించాను

శ్రద్ధా కపూర్, రాజ్ కుమార్ రావు, పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రల్లో నటించిన స్త్రీ2 చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అయితే, ఈ సినిమాకు సీక్వెల్‌గా పార్ట్ 3 రానుంది. ఈమేరకు శ్రద్ధా కపూర్ పలు విషయాలను పంచుకుంది. ఆగష్టు 15న విడుదలైన స్త్రీ2 కేవలం రూ.50 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కితే.. సుమారు రూ. 700 కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించి రికార్డ్ క్రియేట్ చేసింది. స్త్రీ2 విజయం పట్ల శ్రద్ధా కపూర్ ఇలా చెప్పుకొచ్చారు. స్త్రీ సినిమా చూసిన ప్రతిసారి ఇలాంటి సినిమా ఇప్పటి వరకు చూడలేదనే ఫీల్ ఉంటుంది. అలాంటి సమయంలో దానికి సీక్వెల్ చేయాలని నన్ను కోరినప్పుడు చాలా సంతోషించాను. పార్ట్1 మించిన విజయాన్ని స్త్రీ2 చిత్రం ద్వారా ప్రేక్షకులు అందించారు. ఈ ప్రాజెక్ట్‌ను ఇంత అద్భుతంగా తెరకెక్కించిన దర్శక నిర్మాతలను అభినందించాలి. ఈ చిత్రం ఫ్రాంచైజీలో భాగంగా మూడో పార్ట్ కూడా రానుంది. అయితే, అందులో మొదటి రెండు భాగాలకు మించిన ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ఇప్పటికే మేకర్స్ ఆ పనులను ప్రారంభించారు.' అని ఆమె చెప్పారు.2018లో స్త్రీ సినిమా విడుదలైంది. ఆ చిత్రం భారీ విజయం అందుకోవడంతో ఈ ఏడాది రెండో పార్ట్ తెరకెక్కించారు. ఇందులో భాగంగానే మూడో పార్ట్‌ను కూడా నిర్మించాలని మేకర్స్ ప్లాన్ చేశారు. హారర్ కామెడీగా వచ్చిన ఈ రెండు సినిమాలు అభిమానులను మెప్పించాయి.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657